## జీవాలకు వ్యాక్సిన్ వేయించాలి



రాజాపురంలో జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్య సిబ్బంది

అయిజ, నవంబర్ 3 : జీవాలకు పారుడు రోగ నివారణకు వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేయిం చాలని పశువైద్యాధికారి స్వరూపరాణి యజమానులకు సూచించారు. శుక్రవారం మండలంలోని రాజాపురం, పర్దీపురం గ్రామాల్లో జీవాలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ .. జీవాలకు రోగాలు రాకుండా ప్రభుత్వం వ్యాక్సిన్ అందజేస్తుందని ఆమె తెలిపారు. 5 మంది యజ మానులకు చెందిన 1,964 గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. జీవాల యజమానులు టీకాలను మేకలు, గొర్రెలకు విధిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మేకలు, గొర్రెలకు పీపీఆర్ టీకాలు

వడ్డేపల్లి, నవంబర్ 3 : మండలంలోని కోయిలదిన్నె గ్రామంలో శుక్రవారం మండల పశువైద్యాధికారి పుష్పలత ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు పారుడు రోగ నివారణ టీకాలను వేశారు. 2,350 గొర్రెలకు, 191 మేకలకు టీకాలు వేశామని జీవాలు వున్న ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది లతీఫ్, రవి ,కృష్ణ, వెంకటమ్మ , గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## అమ్మాయి అదృశ్యం.. కేసు నమోదు

వడ్డేపల్లి, నవంబర్ 3 : శాంతినగర్‌కు చెందిన నాగరాజు కూతురు ఈ నెల 2వ ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని పోలీసులు తెలిపారు. సాయంత్ర దాక వెతికినా ఆచూకీ లభించలేదని తన బిడ్డ ఆచూకిని కనుగొనాలని కోరుతూ శాంతినగర్ స్టేషన్‌లో ఎస్సై నరేష్‌కు ఫిర్యాదు చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



పోలింగ్‌బూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీడివో రాఘవా

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 3 : మండలంలోని పుటాన్‌దొడ్డి, వేముల గ్రామంలో పాఠశాలలోని పోలింగ్‌బూత్‌ను శుక్రవారం రోజు ఎంపీడీవో రాఘవ పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో గదులు, విద్యుత్ సౌకర్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం నర్సరీని పరిశీలించి బ్యాగ్‌ఫిల్లింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వేముల కార్యదర్శి నరేశ్, పుటాన్‌దొడ్డి కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ

ఉండవెల్లి, నవంబర్ 3 : మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని విద్యుత్ ఏడీఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలపై ప్రజలు తెలిపారు. డీడీలు కట్టినా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వ లేదని కొందరు రైతులు మొరపెట్టుకున్నారు. వీటిపై ఏడీఈ చిన్నమక్బూల్ మాట్లాడుతూ త్వరలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈలు సుబ్బరాయుడు, శివకు మార్, సత్తార్, రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎస్ఈఏఎస్ సర్వేపరీక్ష

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 3 : మండలంలోని 43 పాఠశాలల్లో ఎస్ఈఏఎస్ (స్టేట్ ఎడ్యూ కేషన్ అచీవ్‌మెంట్ సర్వేపరీక్ష) ప్రశాంతంగా నిర్వ హిం చారని ఎంఈవో రాజు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని 43 పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. సాయుధ చైతన్య పాఠశాలలో 81, సరస్వతీ పాఠశాలలో 180, జెడ్పీహె చ్ఎస్‌లో 20 మంది విద్యార్థులు పరీక్షకు హాజ రైనట్లు తెలిపారు.

# రైతులకు సాగు నీరు అందించాలి..

### ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే అబ్రహం

రాజోళి, నవంబర్ 3 : నియోజకవర్గ రైతులు అధైర్యపడొద్దని 15 రోజుల్లో పూర్తి స్థాయిలో పంటలకు నీరు అందుతుందని ఎమ్మెల్యే అబ్రహం తెలిపారు. శుక్రవారం ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడి ఆర్డీఎస్ కాలువకు 4వేల ఇండెంట్‌తో నీటి విడుదల చేస్తు రైతులను ఆదుకోవాలని చరవాణి ద్వారా ఎమ్మెల్యే మాట్లాడారని తెలిపారు. రైతుల వేసిన పంటలు పూర్తయ్యేదాక ఇండెంట్ కొనసాగితే బాగుంటుందని, కర్నూల్ ఇరిగేషన్ అధికారులతో చరవాణిలో సంప్రదిస్తూ ఇండెట్ ఏర్పాటులో కలిసి ముందుకు పోవాలన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ రైతులు నీరులేక పంటలు ఎండిపోతున్నాయని అధికారులకు తెలియజేశారు. నీటి విడుదలపై స్పందించిన అధికారులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. రైతులకు త్వరలో పంటలకు నీరు అందుతుందని అధైర్యపడొద్దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆర్డీఎస్ చైర్మన్ తనగల సీతరా మిరెడ్డి ఉన్నారు.



ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

## సరిహద్దులపై పోలీసుల ప్రత్యేక నిఘా

కేటీదొడ్డి, నవంబర్ 3 : ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలని రాయిచూరు, నందిన్నె చెక్‌పోస్ట్ సీఐ నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు నందిన్నె చెక్‌పోస్ట్‌ను సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు. ప్రత్యేకంగా ఫోర్ వీలర్ వాహనాలను క్షుణ్ణంగ పరిశీలించి, తనిఖీ చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో బంగారం తీసుకెళ్లే వారు రసీదులు వెంట ఉంచుకోవాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు, వస్తువులు, కానుకలు తీసుకెళ్తే సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి, యోన, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నందిన్నె చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సిబ్బందితో సీఐ నరేందర్‌రెడ్డి

# జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

గద్వాల రూరల్, నవంబర్ 3 : మండలంలోని కొండపల్లి రోడ్డు సమీపంలో శుక్రవారం శ్రీ రమ్య ఇండస్ట్రీస్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. ఇందు కు సంబంధించి స్థానికులు, మిల్లుసిబ్బంది కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మిల్లులో రైతులనుంచి కొనుగోలు చేసిన పత్తిని నిల్వ ఉంచారు. అయితే సాయంత్రం విద్యుత్‌షాక్ సర్క్యూట్ ద్వారా పత్తికి నిప్పంటుకున్నట్లు తెలుస్తుంది. పత్తికావడంతో మంటలు విస్తరించాయి. వెంటనే ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.అప్పటికే పెద్దఎత్తున నిల్వ ఉంచిన పత్తి అగ్నికి ఆహుతైంది. దాదాపు రూ.1.50 కోట్ల వరకు నష్టం జరిగి ఉంటుందని సిబ్బంది తెలిపారు. అయితే ఫైర్ సిబ్బంది మంటలు విస్తరిం చకుండా ఆర్పివేయడంతో నష్టాన్ని తగ్గించారు. కాగా ఫైర్ సిబ్బంది శంకర్‌ను నష్టం వివరాలు అడుగగా పూర్తిగా లెక్కించలేదని అంచనా వేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు.



రమ్య ఇండస్ట్రీలో అగ్నిప్రమాదంలో కాలిపోయిన పత్తి

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### డీఈవో సిరాజుద్దీన్

మానవపాడు, నవంబర్ 3 : విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భో జనం మెను ప్రకారం నాణ్యతతో అందించాలని డీఈవో సిరా జుద్దీన్ ఉపాధ్యాయులను ఆదేశించా రు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యూ కేషనల్ అచీవ్ మెంట్ టెస్ట్ పరీక్షా కేంద్రాన్ని ఆయన పరి శీలించారు. 6,9 తెలుగు మీడియం విద్యార్థులకు నిర్వ హించిన ఈ పరీక్ష కేంద్రాన్ని డీఈవో పరి శీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరి శీలిం చారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ఉపాధ్యాయులు బోధన బాగా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. వంట ఏజెన్సీ వారితో మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనాన్ని బాగా చేయాలని నాణ్యతా ప్రమా ణాలు పాటించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయాలని సూచించారు.





మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో సిరాజుద్దీన్

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

అయిజ, నవంబర్ 3 : ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రహదారులపై పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని కర్నూల్, రాయి చూర్, నాగల్‌దిన్నె రహదారులపై వెళ్తున్న లారీలు, గూడ్స్ వాహనాలు, జీపులు, ఆటోలు, బొలరో వాహనాలను ఎస్సై నరేశ్‌కు మార్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రూ. 50 వేల మించి నగదు, మద్యం తరలించినా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా అయిజ పట్టణం ఉండటంతో రహదారులపై పోలీసులతో గస్తీ ముమ్మరం చేశామని ఎస్సై తెలిపారు. అధికంగా నగదు, బంగారు ఆభరణాలు తరలిస్తే సంబంధిత ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై నరేశ్‌కుమార్

# ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో

అయిజ, నవంబర్ 3 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో చేరుతోంది. శుక్రవారం ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 92 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 184 క్యూసెక్కులు నమోదైనట్లు ఆర్డీఎస్ ఏఈ రాందాస్ తెలిపారు. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 138 క్యూసెక్కులు చేరుతుండగా, ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 4.2 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**టీబీ డ్యాంలో 30.555 టీఎంసీల నిల్వ ..**

కర్ణాటకలోని తుంగభద్రా డ్యాంలో ప్రస్తుతం 30.555 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో నిల్ నమోదు కాగా, అవుట్‌ఫ్లో 9,052 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 30.555 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి ప్రస్తుతం 1606.13 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.